
www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 22 మే 2024
5
చిత్తూరు





చిత్తూరులో



పలమనేరులో

అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు..



- జెసి శ్రీనివాసులు

ప్రజాశక్తి-పూతలపట్టు: వాగులు వంకలు, రీచ్‌ల నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని జెసి శ్రీనివాసులు హెచ్చరించారు. మంగళవారం భూగర్భ గనులు శాఖ, జిల్లా పంచాయతీ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, సెబ్, ఎక్స్‌సైజ్, గ్రౌండ్ వాటర్, ఇరిగేషన్, జిల్లా పంచాయతీ శాఖ అధికారులతో కలసి ఆయన మండలంలోని వావిల్ తోట రీచ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఉత్తర్వులు మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలతో జిల్లాలో ప్రభుత్వంచే గుర్తించిన 14 ఇసుక రీచ్‌లను సంబంధిత శాఖల అధికారులతో కలసి పూతలపట్టు ఇసుక రీచ్‌ను పరిశీలించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఇసుక రీచ్‌ల కమిటీకి ఛైర్మన్‌గా జిల్లా కలెక్టర్, వైస్ ఛైర్మన్‌గా జాయింట్ కలెక్టర్, భూగర్భ గనుల శాఖ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, డిపిఓ, ఆర్‌టిఓ, గ్రౌండ్ వాటర్, సెబ్, ఇరిగేషన్, జిల్లా పంచాయతీ అధికారులు మెంబర్లగా ఉంటారని తెలిపారు. గతంలో ఇసుక రీచ్‌లకు ఇచ్చిన అనుమతులు గడువు పూర్తి అయ్యిపోయిందని తెలిపారు. ఆయన వెంట ఏఎస్పీ, సెబ్ ఇన్‌ఛార్జ్ సుబ్బరాజు, భూగర్భ గనుల శాఖ డిడి కేయల్‌యం ప్రసాద్, జియాలజిస్ట్ పోలిరెడ్డి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఏఈఈ మధన్ మోహన్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

వర్షాలొస్తున్నాయ్.. స్ట్రాంగ్ రూంల వద్ద జాగ్రత్త



- ఎస్పీ మణికంఠ చందోలు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: ఎస్‌వీ సెట్ కళాశాలలో భద్రపరిచిన ఈవీఎం బాక్స్‌ల స్ట్రాంగ్ రూమ్‌లను ఎస్పీ వి.ఎన్.మణికంఠ చందోలు మంగళవారం పరిశీలించారు. కురుస్తున్న వర్షాల కారణంగా స్ట్రాంగ్ రూమ్‌ల స్థితిగతులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. వర్షాల కారణంగా వర్షపు నీరు స్ట్రాంగ్ రూమ్‌లోనికి వెళ్ళకుండా జాగ్రతలు తీసుకోవాలి తెలిపారు. అనంతరం సి.సి.కెమెరాల పనితీరును పరిశీలించి, విధులు నిర్వహిస్తున్న అధికారులకు, సిబ్బందికి దిశా నిర్దేశం చేస్తూ కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యేంతవరకు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఏ చిన్న అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా పటిష్ట భద్రతను కల్పించాలన్నారు. జిల్లా ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎస్.ఆరిఫుల్లా, ఏ.ఆర్ డిఎస్పీ మహబూబ్ బాష, ఆర్‌ఐ నీలకంటేశ్వర రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా నడివీధి గంగమ్మ జాతర

ప్రజాశక్తి-పూతలపట్టు: పూతలపట్టు మండల కేంద్రంలోని బజారు వీధిలో మంగళవారం తెల్లవారుజామున నాలుగు గంటల ప్రాంతంలో నడివీధి గంగమ్మను ప్రతిష్ఠించారు. ముందుగా ధర్మకర్త జగదీశ్వర్ రెడ్డి దంపతులు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకోవడం కోసం మండలంలోని నలుమూలల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. సాయంత్రం ఆలయ పరిసరాల చుట్టూ గ్రామస్తులు పెద్ద ఎత్తున పొంగిళ్లు పెట్టి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. భక్తులు వివిధ వేషధారణలతో అమ్మవారి ముక్కులను తీర్చుకున్నారు. నేడు సాయంత్రం మూడు గంటలకు అమ్మవారి నిమజ్జన కార్యక్రమం ఉంటుందని ధర్మకర్త తెలిపారు.

వెదురుకుప్పం: వెదురుకుప్పం మండలం పచ్చికాపల్లంలో వెలసిన శ్రీ తిరుపతి గంగమ్మ తల్లి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిగాయి. ఆలయ అర్చకులు సాంప్రదాయ పద్ధతిలో అమ్మవారిని పూలతో అలంకరించి నైవేద్యం సమర్పించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. గ్రామస్తులు మంగళవారం సాయంత్రం అమ్మవారికి పొంగళ్ళు పెట్టి మొక్కు తీర్చుకున్నారు. మండలంలో తంగేళిమిట్ట, అడపాలబైలు, బ్రాహ్మణ పల్లె, తిమ్మిరెడ్డి కండ్రిగ, తదితరగా గ్రామాలలో గంగమ్మకు పూజలు జరిపారు.

నడి వీధి గంగమ్మను దర్శించుకున్న ఎస్పీ

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: గంగమ్మ జాతర సందర్భంగా నడివీధి గంగమ్మను ఎస్పీ వి.ఎన్.మణికంఠ చందోలు మంగళవారం దర్శించుకున్నారు. గుడి ధర్మకర్తలు ఎస్పీకి శాలువాలు కప్పి సన్మానించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ చిత్తూరు పట్టణ ప్రజలకు గంగమ్మ జాతర శుభాకాంక్షలు తెలిపారు. పట్టణ ప్రజలు అందరు సుఖ సంతోషాలతో భక్తి శ్రద్దలతో జాతరను జరుపుకోవాలని, భారీ వర్షాలు కురవనున్న తరుణంలో భక్తులు అందరు తగు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణలో బాగంగా జాతర నిర్వహించే ప్రదేశాలలో ట్రాఫిక్ మళ్లింపు ఉంటుందన్నారు. ప్రజలు దీనిని గమనించి ఇతర మార్గాలు ఎంచుకోవాలని, జాతర ముగిసేవరకు పోలీసు వారికి సహకరించాలని కోరారు. భక్తుల రక్షణార్థం భద్రత చర్యలలో భాగంగా బ్యారికేడ్లు ఏర్పాటు చేశామన్నారు. పిక్ పాకెటింగ్, ఆకతాయిల వెకిలి చేష్టల నివారణకు నిష్ణాతులైన క్రైమ్ సిబ్బందితో ప్రత్యేక క్రైమ్ బృందాలు ఏర్పాటు చేసి నిరంతరం నిఘా ఉంచామన్నారు. సి.సి. కెమెరాలు ఇప్పటికే అమర్చామని దానిని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్‌కి అనుసందానం చేసి నిరంతరం పోలీసులతో పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ఎవరికైన ఏదైనా సమస్య ఉన్న మీ దగ్గరలో ఉన్న పోలీసులకు లేదా డయల్ 100 లేదా పోలీస్ వాట్సప్ నెంబర్ 9440900005కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.



పూతలపట్టులో

పలమనేరులో తిరుపతి గంగమ్మ విశ్వరూప దర్శనం

ప్రజాశక్తి-పలమనేరు: పలమనేరులో తిరుపతి గంగమ్మ జాతర ఘనంగా జరిగింది. సోమవారం రాత్రి 11:30గంటలకు పలమనేరు పాతపేట వేణుగోపాల స్వామి గుడి వద్ద ప్రారంభమైన గంగమ్మ శిరస్సు మెరవని అట్టహాసంగా జరిగింది. గంగమ్మ భక్తులు విశేషంగా పాల్గొన్నారు. వేణుగోపాల స్వామి గుడి ప్రారంభమైన గంగమ్మ శిరస్సు మెరవని తాలూకా కచేరి వీధి ఎంపీటీ రోడ్డు జెవిలి వీధి బజారి వీధి కుండా గంగమ్మ గుడి వీధి ఉదయం ఐదు గంటలకు చేరుకుంది. సాంప్రదాయబద్ధంగా గంగమ్మ విశ్వరూప దర్శనం ఉదయం ఆరు గంటలకే ప్రారంభమై విశేషంగా భక్తులను దర్శనం ఇవ్వడం జరిగింది. ఈ జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పలమనేరు పోలీసు శాఖ వారు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. అమ్మవారిని మాజీ మంత్రి అమరనాథ్‌రెడ్డి దర్శించుకున్నారు.

జన బాహుళ్యంలోకి వెంగమాంబ సాహిత్యం : జెఇఒ గౌతమి



వెంగమాంబ జయంతి ఉత్సవాల్లో జెఇఒ గౌతమి, కుసుమకుమారి

ప్రజాశక్తి - క్యాంపస్: తరిగొండ వెంగమాంబ తన రచనల ద్వారా భావితరాలకు ఎనలేని సాహిత్య సంపదను అందించారని, జనబాహుళ్యంలోకి ఆమె సాహిత్యాన్ని టిటిడి తీసుకెళుతోందని జేఈఓ గౌతమి ఉద్ఘాటించారు. శ్రీవారి అపర భక్తురాలైన భక్త కవయిత్రి మాతశ్రీ తరిగొండ వెంగమాంబ 294వ జయంతి ఉత్సవాలు మంగళవారం తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ తరిగొండ వెంగమాంబ శ్రీవారిపై భక్తి శ్రద్ధలతో అనేక సంకీర్తనలు రచించారన్నారు. వెంగమాంబ సాహిత్యాన్ని, రచనలు, కీర్తనలను జన బాహుళ్యంలోకి తీసుకెళ్లేందుకు టీటీడీ కషి చేస్తోందన్నారు. ముత్యాల హారతి రూపంలో శ్రీవారిలో ఐక్యమయ్యారన్నారు. సాహితీ సదస్సుకు అధ్యక్షత వహించిన అనంతపురం ఎస్‌కె వర్సిటీ మాజీ ఉపకులపతి డా.కుసుమకుమారి మాట్లాడుతూ వెంగమాంబ ఎన్నో రచనలు చేసినా ఆమె రచనలకు గుర్తింపు రాలేదన్నారు. టీటీడీ తరిగొండ వెంగమాంబ ప్రాజెక్టు ఏర్పాటు చేసి ఆమె సాహిత్యాన్ని, రచనలను వెలుగులోకి తీసుకొని వచ్చిందని చెప్పారు. శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానల్ ఛైర్మన్ డా. సాయికష్ణ యాచేంద్ర మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు అర్థం చేసుకునేందుకు వీలుగా జనరంజకమైన భాషలో వెంగమాంబ రచనలు చేశారని తెలిపారు. వెంగమాంబ పాటలు సామాన్య జనులు పాడుకునే విధంగా వుంటాయన్నారు. నెల్లూరుకు చెందిన ప్రాచీన విశిష్ఠ అధ్యయన కేంద్రం డా. లోకేశ్వరి మాట్లాడుతూ వెంగమాంబ సాహిత్యంలో భక్తి అనేది ప్రత్యేకంగా కనిపిస్తుందన్నారు. అన్నమాచార్య ప్రాజెక్టు సంచాలకులు డా. ఆకెళ్ళ విభీషణ శర్మ మాట్లాడుతూ వెంగమాంబ మొత్తం 18 రచనలు చేయగా, ఇందులో శ్రీ వేంకటాచల మహత్యం గ్రంథం చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో శ్వేత సంచాలకులు భూమన్ సుబ్రహ్మణ్యం రెడ్డి పాల్గొన్నారు.

తిరుమలలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

టిటిడి అధికారులు ఘన స్వాగతం

ప్రజాశక్తి -తిరుమల

శ్రీవారి దర్శనార్థం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తిరుమలకు చేరుకున్నారు. మంగళవారం రాత్రి పద్మావతి నగర్‌లోని అతిథి గహం వద్దకు చేరుకున్న రేవంత్ రెడ్డి దంపతులకు టిటిడి ఈవో ధర్మారెడ్డి స్వాగతం పలికారు. రాత్రికి తిరుమలలో రేవంత్ రెడ్డి బస చేయనున్నారు. మనవడికి పుట్టు వెంట్రుకలు మొక్కుబడిని స్వామివారికి తీర్చనున్నారు. బుధవారం ఉదయం వీఐపీ బ్రేక్ దర్శనంలో రేవంత్ రెడ్డి దంపతులు స్వామివారిని దర్శించుకొని తిరుగు ప్రయాణం కానున్నారు. ఈ సందర్భంగా పలువురు ఏపీ కాంగ్రెస్ నేతలు ఆయనను కలవడానికి వచ్చారు.




రవి మనోహర ఆచారి డిఎస్‌పిగా బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: తిరుపతి డీఎస్పీగా కే.రవి మనోహర ఆచారి మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఏసీబీ డీఎస్పీగా విధులు నిర్వహిస్తున్న ఆయన ఎన్నికల పోలింగ్ రోజు, ఆ మరుసటి రోజు తిరుపతి, చంద్రగిరిలో జరిగిన అల్లర్లపై విచారణ చేపట్టిన సిట్ బృందానికి నాయకత్వం వహించారు. మంగళవారం తిరుపతిలో ఈస్ట్ డిఎస్‌పిగా బాధ్యతలు నిర్వహించారు. ఆయన గతంలో తిరుపతి ఈస్ట్ సిఐగా ఉన్నారు. బాధ్యతల స్వీకరణ అనంతరం మీడియాతో మాట్లాడుతూ తిరుపతిలో శాంతి భద్రతలను కాపాడటంలో తనవంతు కృషి చేస్తానని, గంగజాతరలో, త్వరలో జరగబోవు ఎన్నికల కౌంటింగ్‌లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకుంటానన్నారు.



అనారోగ్య 'శ్రీ'



పెండింగ్ బిల్లుల కోసం నిరీక్షణ
ఉమ్మడి జిల్లాల్లో రూ.160 కోట్ల పైమాటే
9 నెలలుగా పైసా విదల్చని ప్రభుత్వం
ఆరోగ్యశ్రీ నెట్‌వర్కు ఆస్పత్రుల గగ్గోలు

ప్రజాశక్తి - తిరుపతి

'చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వ వైద్య రంగం స్వరూపాన్నే మార్చేశాం.. దేశంలో ఎక్కడా లేని విధంగా ఆరోగ్యశ్రీ పథకం కింద చికిత్స వ్యయ పరిమితిని ఏకంగా రూ.5 లక్షల నుంచి 25 లక్షలకు పెంచుతూ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నాం'**...ఎన్నికలకు ముందు ప్రభుత్వ డాంభికాలు**

'ఉమ్మడి చిత్తూరు జిల్లాలో నెట్‌వర్కు ఆస్పత్రులకు ఇవ్వాల్సిన బకాయి రూ.160 కోట్ల పైమాటే. తొమ్మిది నెలలుగా ప్రభుత్వం పైసా విదిల్చిన పాపాన పోలేదు. ప్రైవేట్‌లో సిబ్బందికి జీతాలు సైతం చెల్లించలేని స్థితిలో ఉన్నాయి. బిల్లులు చెల్లించకపోతే ఇకపై వైద్యం చేయలేం..' **... ఆరోగ్యశ్రీ నెట్‌వర్కు ఆస్పత్రుల గగ్గోలు**

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 38 నెట్‌వర్కు ఆరోగ్యశ్రీ ఆస్పత్రులు ఉన్నాయి. వీటిలో ఆరోగ్యశ్రీతో పాటు ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్, వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీమ్‌ల ద్వారా రోగులకు మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నారు. అయితే గత తొమ్మిది నెలలుగా పెండింగ్ బకాయిలు రూ.160 కోట్లకు పైగా పేరుకుపోయి ఉంది.

కేంద్ర నిధుల పైనే ఆశలు

ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రులకు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడూ సక్రమంగా నిధులు విడుదల చేసిన దాఖలాలు లేవు. ఏడాదికి రెండు మూడుసార్లయినా 'మేం వైద్యం అందించలేం బాబోయ్' అంటూ ఆరోగ్యశ్రీ నెట్ వర్కు ఆస్పత్రులు చేతులెత్తుస్తూ ఉంటాయి. ఇలాంటి పరిస్థితుల్లో కేంద్రం అమలు చేసే ఆయుష్మాన్ భారత్ నిధులే ఆరోగ్యశ్రీ ట్రస్ట్‌కు పెద్ద అండగా నిలుస్తున్నాయని తెలుస్తోంది. నెట్‌వర్క్ ఆస్పత్రుల బకాయిలకు ఆయుష్మాన్ భారత్ నిధులనే వాడుతున్నారని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నాయకులు విమర్శలు గుప్పిస్తున్నారు. ఆరోగ్యశ్రీ ట్రస్టుకు, ఆయుష్మాన్ భారత్‌కు మధ్య నిధుల విషయంలో కొంత గందరగోళం ఏర్పడినట్లు సమాచారం. ట్రస్ట్‌లోని ఆర్థిక విభాగం ఆయుష్మాన్ భారత్‌కు ఇవ్వాల్సిన సమాచారాన్ని ఇవ్వకుండానే నిధులు విడుదల చేయాలని కోరింది. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన నేషనల్ హెల్త్ ఏజెన్సీ (ఎన్‌హెచ్‌ఏ) ముందు తాము అడిగిన సమాచారం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి గట్టిగా చెప్పినా ప్రయోజనం లేదన్న విమర్శ లున్నాయి. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఆరోగ్యశ్రీ నిధుల విడుదల విషయంలో తమకే మాత్రం సంబంధం లేనట్లు వ్యవహరిస్తోంది తప్ప ఇతర నిధులను సర్దుబాటు చేసే పరిస్థితులు లేకపోవడం గమనార్హం.

'ఈహెచ్‌ఎస్' డబ్ల్యుజే హెచ్‌ఎస్ పరిస్థితి మరీ దారుణం

రాష్ట్రంలో ఉద్యోగుల ఆరోగ్య భద్రత పథకం (ఈహెచ్‌ఎస్), వర్కింగ్ జర్నిస్టుల హెల్త్ స్కీమ్ ల పరిస్థితి మరింత దారుణంగా తయారైంది. ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ పరిధిలో ఉన్న ఆస్పత్రులు ఈహెచ్‌ఎస్ అంటేనే వణికిపోతున్నాయి. వీటికి సంబంధించి ప్రతినెలా రూ.70 నుంచి రూ.80 లక్షల విలువైన బిల్లులు వస్తాయి. ఆ మాత్రం బిల్లులను కూడా చెల్లించలేని పరిస్థితుల్లో ప్రభుత్వం ఉందా ? అంటూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్రస్థాయిలో ప్రధాన బాధ్యతల్లో ఉన్న ఓ నేత విమర్శిస్తుండటం గమనార్హం. ప్రభుత్వంపై 'స్వరం' పెంచడానికీ వీరు భయపడుతూ ఉన్నారు.

'స్వరం' పెంచితే ఎక్కడ తమ ఆస్పత్రులకు వచ్చే బిల్లులు నిలిచిపోతాయేమోననే భయం వారిలో ఉన్నట్లుగా అర్థమవుతోంది.


జాతర జోరు..!

వైభవంగా గంగమ్మకు పొంగళ్లు
తరలివచ్చిన భక్తులు, రాజకీయ నేతలు
నగరంలో ఎటు చూసినా వేషాల సందడి



ప్రజాశక్తి -తిరుపతి టౌన్

తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ జాతర మంగళవారం వైభవంగా జరిగింది. వారం రోజుల పాటు భక్తులు వివిధ వేషధారణల్లో నగరంలో సందడి చేశారు. ఆలయం వద్ద పెద్ద సంఖ్యలో భక్తులు పొంగళ్లు పెట్టి, అమ్మవారి మొక్కులు తీర్చి దర్శించుకోవడం కనిపించింది. ఈనెల 14వ తేదీ చాటింపుతో ప్రారంభమైన జాతర బుధవారం తెల్లవారుజాముతో ముగియనుంది. ఒక్కో రోజు ఒక్కో వేషంలో భక్తులు దర్శనమిచ్చారు. మంగళవారం తెల్లవారుజాము నుంచి గంగమ్మను ఆలయ అధికారులు, అర్చకులు అందంగా అలంకరించి, వజ్ర కిరీటం తొడిగారు. తిరుపతి నగర వాసులు తెల్లవారుజామున నాలుగు గంటలకు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయం వద్ద పెద్ద సంఖ్యలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ కార్యాలయాల్లో గంగమ్మ జాతర సందర్భంగా ఉద్యోగులకు ఐచ్ఛిక సెలవు ప్రకటించారు. జాతర సందర్భంగా వ్యాపారస్తులు, రాజకీయ నాయకులు, అమ్మవారి భక్తులు అన్నదానంతో పాటు మజ్జిగ పంపిణీ చేశారు. ఉదయం టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, మేయర్ డాక్టర్ శిరీష, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి, తిరుపతి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరని శ్రీనివాసులు కుటుంబ సభ్యులు అమ్మవారిని దర్శించుకున్నారు. వారితో పాటు జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్, తిరుపతి అర్బన్ ఎస్పీ హర్షవర్ధన్ రాజు, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఆదితి సింగ్ విచ్చేశారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు కూటమి అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్పొరేటర్ ఆర్‌సి మునిక్రిష్ణ, దొడ్డారెడ్డి రామక్రిష్ణారెడ్డి, కంకణాల రజనీకాంత్, గంగమ్మగుడి మాజీ ఛైర్మన్ భరణియాదవ్ పాల్గొన్నారు. టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి మేయర్ శిరీషతో కలిసి స్వయంగా అన్నప్రసాద వితరణ చేశారు. చంద్రగిరి సిట్టింగ్ ఎంఎల్‌ఏ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కుటుంబ సభ్యులు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, ఉమ్మడి చిత్తూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి వేపమండలు, వెలుగుతున్న దీపాలతో మొక్కు తీర్చుకున్నారు. బాబు జగ్జీవన్‌రామ్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఉదయగిరి రఘు ఆధ్వర్యంలో వాకర్స్‌కు మజ్జిగ పంపిణీ చేశారు. వాకర్స్ ఇంటర్నేషనల్ మాజీ గవర్నర్ ఆర్కాట్ కృష్ణప్రసాద్ పాల్గొన్నారు. ఎప్పటిలాగే రాజకీయ నేతల, ఉన్నతాధికారుల సాక్షిగా 'బలి' యథేచ్ఛగా సాగింది.







'ఆడ'వేషంలో మగోళ్ల సందడి

టీకాలు పంపిణీ



బీటీ వ్యాక్సిన్ వేస్తున్న పశు వైద్య సిబ్బంది

ప్రజాశక్తి-సోమల: మండలంలోని గొర్రెలు, మేకలకు నెత్తి పిడుగు వ్యాధి నివారణ కోసం ఈటి వ్యాక్సిన్ పంపిణీ చేస్తున్నట్లు పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు శ్రీనివాసులు నాయుడు తెలిపారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు పడుతూ ఇప్పుడిప్పుడే గడ్డి మొలుస్తున్న వేళ ఆ గడ్డిని తిన్న గొర్రెలు, మేకలు క్లాస్ట్రేడియం అనే బ్యాక్టీరియా కడుపులో పెరిగి బాగా ఆరోగ్యంగా ఉన్న గొర్రెలు మేకలు ఉన్నట్లుండి క్రింద పడిపోతాయన్నారు. గిలగిలా కొట్టుకుంటూ పళ్ళు కొరుకుతూ క్షణాల వ్యవధిలో మృత్యువాత పడతాయని తెలిపారు. దీని నివారణ కోసం బీటీ వ్యాక్సిన్ తప్పకుండా గొర్రెలు మేకలకు వేయించాలని ఇప్పటికే మండలంలో పశు వైద్య సిబ్బంది వ్యాక్సిన్ వేసే కార్యక్రమంలో ఉన్నారని తెలిపారు. పశు వైద్యాధికారిని చందన ప్రియ మాట్లాడుతూ మండలానికి 13వేల డోసుల బీటీ వ్యాక్సిన్ సరఫరా అయిందని గొర్రెలు మేకల యజమానులు తప్పకుండా తమ జీవాలకు వ్యాక్సిన్ వేయించాలని కోరారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

గ్రంథాలయంలో వేసవి శిక్షణా శిబిరం



గ్రంథాలయంలో పుస్తకాలు చదువుతున్న విద్యార్థులు

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: గంగాధర నెల్లూరులోని గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిక్షణ శిబిరం జూన్ 7వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని గ్రంథాలయ అధికారి ఎం.రాజేంద్ర బాబు తెలిపారు. మంగళవారం ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు ఇష్టమైన పుస్తకాలు, జీకే, పొడుపు కథలు, నీతి కథలు, దినపత్రికలు చదవచ్చు అని తెలిపారు. తల్లి తండ్రులు గ్రంథాలయంకు విద్యార్థులను పంపించాలని పుస్తకాలను చదివి జ్ఞానాన్ని పెంచుకోవాలని కోరారు.

విష జ్వరాలపట్ల అప్రమత్తంగా ఉండాలి


❖ జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ రవిరాజు



అనారోగ్యంతో ఉన్న చిన్నారిని పలకరిస్తున్న డాక్టర్ రవిరాజు

ప్రజాశక్తి-కార్వేటినగరం: వాతావరణ మార్పుల వల్ల వ్యాపించే విష జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా వ్యాధినిరోధక టీకాల అధికారి డాక్టర్ రవిరాజు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రవిరాజు మాట్లాడుతూ వాతావరణం మార్పుల వల్లవ్యాప్తి చెందే పలు విషజ్వరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వీధుల్లో వర్షపు నీరు నిల్వకుండా చూడాలన్నారు. తాగునీరు కలుషితం కావడం వల్ల డెంగీ, టైఫాయిడ్, డైయేరియా వంటి జ్వరాలు వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. రోజులు తరబడి జ్వరం, నీరసంతో బాధపడుతున్నవారు. వెంటనే ప్రభుత్వ ప్రాథమిక ఆస్పత్రిలో వైద్యులను సంప్రదించాలని పేర్కొన్నారు. అడలీ బీసీజీ వ్యాక్సిన్ను 60 సంవత్సరాలు నిండి ప్రతి ఒక్కరూ వేసుకోవాలని పేర్కొన్నారు. అదే విధంగా 18 నుంచి 59 సంవత్సరాల లోపు వారు దీర్ఘకాలిక (డైయాబిటిక్) వంటి వ్యాధులతో బాధపడుతున్న వారికి తప్పనిసరిగా అవగాహన కల్పించి వారు వ్యాక్సినే వేసుకునే విధంగా చూడాల్సిన బాధ్యత వైద్య సిబ్బందిపై ఉందన్నారు. అనంతరం సీహెస్లో ల్యాబ్ను పరిశీలించి సిబ్బందికి పలు అంశాలపై సూచనలు, సలహాలు అందించారు. రాత్రి సమయంలో డాక్టర్ విధుల్లో ఉంటూ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. కార్యక్రమంలో సీహెచ్సీ సీనియర్ మెడికల్ అధికారి డాక్టర్ ఆనందమూర్తి, డాక్టర్ గోపినాథ్, డాక్టర్ కీర్తి, హెల్త్ అసిస్టెంట్ అభరిషరాజు, హిదయతుల్లా, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీవారి ప్రసాదానికి బెల్లం సేకరణ



సేకరించిన బెల్లం తరలిస్తున్న అధికారులు

ప్రజాశక్తి-ఎస్ఆర్ పురం: టీటీడీ లడ్డు ప్రసాదానికై ప్రకృతి వ్యవసాయంలో పండించిన చెరుకుతో తయారుచేసిన బెల్లాన్ని రైతుల దగ్గర నుంచి సేకరించి తిరుమలకి తరలించడం జరిగిందని చిత్తూరు డిపిఎం వాసు తెలిపారు. మంగళవారం ఎస్ఆర్ పురం మండలంలోని మంగుంట గ్రామంలోని ప్రకృతి వ్యవసాయ రైతులు గత నాలుగు సంవత్సరాలుగా వారి సొంత పొలంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో పండించారు. ఆ చెరుకుతో తయారైన బెల్లాన్ని గత సంవత్సరం నుంచి మట్టి నమూనాలు, ఉత్పత్తులు నమూనాలు సేకరించి (ఐటిసి ల్యాబ్) ముఖాంతరం పరీక్షలు నిర్వహించి రసాయన రహిత ఉత్పత్తులుగా (పిజిఎస్) ద్వారా గుర్తింపు పొందిన దానిని ఆర్వైఎస్ డిపిఎం వాసు, మార్కెటింగ్ డియం రమేష్ సహకారంతో రాష్ట్రస్థాయి మార్కెటింగ్ ఎన్ఎఫ్ఏ పర్యవేక్షణలో ఆర్బికే సిబ్బంది భరత్ ఆధ్వర్యంలో 10టన్నుల బెల్లాన్ని మంగళవారం టీటీడీ లడ్డు ప్రసాదానికై తరలించారు. డిపిఎం వాసు, మార్కెటింగ్ రమేష్ ఆధ్వర్యంలో జెండా ఊపి ప్రారంభించారు. రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ప్రకృతి వ్యవసాయ రైతులు శేషాద్రి రెడ్డి, జయచంద్ర రెడ్డి సుబ్రమణ్యం రెడ్డి పాల్గొన్నారు.

పెద్దిరెడ్డిని కలిసిన నాయకులు



ప్రజాశక్తి - పూతలపట్టు: మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డిని మంగళవారం పూతలపట్టు మండల వైసీపీ నాయకుడు జగదీశ్వర్ రెడ్డి, బంగారుపాళ్యం వైసిపి నాయకులు కుమారరాజా తదితరులు ఆయన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. రాజకీయ పరిస్థితులు, పోలింగ్ విధానాలపై అన్న చర్చించినట్టు సమాచారం.

కష్టించి పనిచేసిన కార్యకర్తలకు రుణపడి ఉంటా

❖ ఆత్మీయ సమావేశంలో మాజీ మంత్రి అమరనాథ్‌రెడ్డి





ప్రజాశక్తి-వికోట, బైరెడ్డిపల్లి: టీడీపీ విజయానికి అనునిత్యం కష్టించి పనిచేసిన ప్రతి కార్యకర్తకూ రుణపడి ఉంటానని మాజీ మంత్రి అమరనాథ్‌రెడ్డి అన్నారు. మంగళవారం వీకోట మండల కేంద్రంలో పీఎంఆర్ కళ్యాణమండపంలో నిర్వహించిన కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వికోట, బైరెడ్డిపల్లి మండల నాయకులతో ఆయన వేర్వేరుగా సమావేశమై మాట్లాడుతూ ఎన్ని అవరోధాలు ఎదురైనా పార్టీ విజయమే లక్ష్యంగా పనిచేసే కార్యకర్తలుండడం గర్వించదగ్గ విషయం అన్నారు. శక్తివంచన లేకుండా కృషి చేసిన కార్యకర్తలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. జూన్ 4న జరగనున్న కౌంటింగ్‌లో కూటమి పార్టీకే సానుకూల ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు. పలమనేరు నియోజ కవర్గంలో సైతం తెలుగు దేశం పార్టీ జెండా ఎగర డం ఖాయమన్నారు. అదే విధంగా రాష్ట్రంలో చంద్రబాబు సీఎం కావడం తథ్యమన్నారు. నాయకులు కార్యకర్తలు పడ్డ కష్టనష్టాలకు తగిన ఫలితం తప్పక అందించి అందరిని ఆదుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో వి.కోట, బైరెడ్డిపల్లి మండలాల పార్టీ అధ్యక్షులు రంగనాథ్, కిషోర్‌గౌడ్, రామచంద్రనాయుడు, ఈశ్వర్ గౌడ్, సుబ్రహ్మణ్యంశెట్టి, నాయకులు డాక్టర్ కృష్ణవేణి, జయకుమార్, సాయిప్రతాప్ గౌడ, రాం బాబు, చౌడప్ప, కృష్ణవేణి జయకుమార్ పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలలో చేర్పించండి



విద్యార్థులు, తల్లిదండ్రులతో మాట్లాడుతున్న అధ్యాపక బృందం

❖ నాణ్యమైన విద్యా ప్రమాణాలతో విద్యా బోధన: ప్రిన్సిపల్
❖ ఊరూరా ప్రభుత్వ కళాశాల అధ్యాపకుల అడ్మిషన్ డ్రైవ్

ప్రజాశక్తి-సోమల: నాణ్యమైన విద్యా ప్రమాణాలతో విద్యా బోధన ఉంటుందని, తల్లిదండ్రులు ఆలోచించి తమ పిల్లలను చేర్పించాలని సోమవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు కోరారు. మంగళవారం సోమల మండలంలో అధ్యాపక బృందం అడ్మిషన్ డ్రైవ్ చేపట్టారు. ఊరూరా తిరిగి పది పూర్తైన విద్యార్థులను కలిగి కళాశాలలో చేరాలని సూచించారు. ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులకు కల్పించే సౌకర్యాలను వివరించారు. నాణ్యమైన విద్యాబోధన అందించి విద్యార్థుల్లో అత్యుత్తమ ఫలితాలు రాబడతామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ గంగాధర నాయుడు మాట్లాడుతూ తమ కళాశాలలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్ఈసి గ్రూపులతో పాటు ఒకేషనల్ గ్రూపు క్రింద ఎమ్మెల్ హెచ్పి విద్యను అభ్యసించే అవకాశం ఉందని వివరించారు. ఇటీవల ఇంటర్మీడియట్ ఫలితాలలో తమ కళాశాలలో మెరుగైన ఫలితాలు వచ్చాయని ఇందుకోసం పదవ తరగతి పాసైన మండలంలోని పలువురు విద్యార్థుల ఇండ్ల వద్దకు వెళ్లి తల్లిదండ్రులను, విద్యార్థులను ఒప్పించి తమ కళాశాలలో చేర్చుకు నేందుకు అడ్మిషన్ డ్రైవ్ కింద అధ్యాపక బృందం చర్యలు చేపట్టిందని తెలిపారు. నాణ్యమైన విద్య అన్ని సబ్జెక్టులకు అధ్యాపకులు ఉన్నారని విద్యా ర్థులకు తెలియజేస్తూ క్యాంపెయిన్ నిర్వహి స్తున్నట్లు అధ్యాపక బృందం పుష్ప కుమార్, రవీంద్ర, శ్రీకాంత్, సత్యనారాయణ, రామకృష్ణ తెలిపారు.

రేపటి నుంచి వేరుశనగ విత్తనాల పంపిణీ



వేరుశనగ విత్తనకాయల బస్తాలు పరిశీలిస్తున్న అధికారులు

ప్రజాశక్తి-గుడిపల్లి: ఖరీఫ్‌కి సంబంధించి వేరుశనగ విత్తనకాయలను శుక్రవారం నుంచి పంపిణీ చేయనున్నట్లు మండల వ్యవసాయ అధికారి నాగరాజు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ రాయితీపై విత్తనాలు అందించడం జరుగుతుందన్నారు. రైతులు ఆధార్, పట్టాదారు పాసుపుస్తకం, మొబైల్ ఆధారంగా ఆయా ఆర్‌బీకే సెంటర్‌లో బయోమెట్రిక్ విధానంలో విత్తనాలు పంపిణీ చేయడం జరుగుతుందని వివరించారు. సాధారణంగా గుడుపల్లి మండలంలో 570హెక్టార్లలో వేరుశనగ సాగు జరుగుతుందని పేర్కొన్నారు. దీనికి అనుగుణంగా మండలానికి 540క్వింటాళ్లు ప్రతిపాదించారని, వేరుశనగ అన్ని రైతు భరోసా కేంద్రాలకు చేరినట్లు వెల్లడించారు. 30కేజీల బస్తా పూర్తి ధర రూ.2790 కాగా 40శాతం సబ్సిడీతో రూ.1140, మొత్తంగా సబ్సిడీ పోను రూ.1710 చెల్లించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. 23న ఆర్‌బీకే సెంటర్‌లో సంప్రదించాలని కోరారు. వేరుశనగ విత్తనాలు తప్పనిసరిగా పంటలు వేసుకోవాలని కోరారు. అలాగే జనము, జీలుగ విత్తనాలు కూడా 50శాతం రాయితీతో 10కేజీల బస్తా ధర 50శాతం రాయితీ పోను రూ.440 రైతు చెల్లించి తీసుకోవచ్చునన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



కందరూరు ఆర్‌బీకేలో రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్న రైతులు

రెండవ రోజూ విశేష స్పందన

ప్రజాశక్తి-సోమల: ఈనెల 23 నుంచి రాయితీపై వేరుశనగ విత్తన పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టనున్న నేపథ్యంలో ముందస్తు రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని మండలంలో రైతు భరోసా కేంద్రాలలో రెండవ రోజు కొనసాగింది. మొదటిరోజు కేవలం 250మంది మాత్రమే రిజిస్ట్రేషన్ చేసుకోగా రెండవ రోజు 1086మంది రైతులు రిజిస్ట్రేషన్ చేసుకుని అధికారులు సీలు వేసి ఇచ్చిన టోకెన్ అందిపుచ్చుకున్నారు. బుధవారం రిజిస్ట్రేషన్ల ప్రక్రియకు ఆఖరి రోజు అని మిగిలిన రైతులు తప్పక రాయితీ వేరుశనగ విత్తనాల కోసం నమోదు చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్ తెలిపారు.

వేరుశనగ పంపిణీకి సర్వం సిద్ధం

ప్రజాశక్తి-సదుం: ఈ నెల 23వ తేదీ నుంచి మండల పరిధిలోని అన్ని రైతు భరోసా కేంద్రాలలో రైతులకు వేరుశనగ విత్తనకాయలు పంపిణీ చేయనున్నట్లు మండల వ్యవసాయ అధికారి హరిప్రసాద్ మంగళవారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా మండలానికి కదిరి-6 రకం 1100క్వింటాళ్లు, నారాయణి-305 క్వింటాళ్లు రకం వేరుశెనగ కాయలు పంపిణీకి సిద్ధంగా ఉన్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. 30కిలోలు బస్తా కదిరి-6 రకం రూ.1710లు, నారాయణి 30కిలోలు బస్తా రూ.1746లు 40శాతం ప్రభుత్వ సబ్సిడీతో కలిపి రైతులకు విత్తన కాయలు అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు.



ఘనంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం




ప్రజాశక్తి-కార్వేటినగరం: టీటీడీ అనుసందానంగా ఉంటున్న రుక్మిణీ, సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో జరగబోయే వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని మంగళవారం ఆలయంలో వేదపండితులు కోయిల్ ఆళ్వార్ కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టారు. ఈ సందర్భంగా వేకుమున స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి అర్చనలు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అర్చకులు గడ్డకర్పూరం, కిచ్చిలి ఆకు, చందనం, పసుపు వంటి సుగంధ ద్రవ్యాలను కలిపి వేద పండుతులు వేద మంత్రాల నడుమ మాడ వీధుల్లో ఊరేగించారు. అనంతరం ఆలయ గర్భగుడిలో గోడలను సుగంధ ద్రవ్యాలను పూసి శుద్ధి కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం స్వామివారిని పట్టు వస్త్ర సుగంద భరిత పుష్పమాలికలతో సుందరంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ సోమశేఖర్, అధికారులు సురేష్‌కుమార్, అర్చకులు నారాయణదాసరి, గోపాల ఆచారి పలువురు పాల్గొన్నారు.

అన్నదానం

ప్రజాశక్తి-కార్వేటినగరం: కార్వేటినగరం ప్రసిద్ధి రుక్మిణీ, సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో టీటీడీ ఆలయ అధికారి సురేష్‌కుమార్ ఆధ్వర్యంలో కార్వేటినగరానికి చెందిన చారుమతి జ్ఞాపకార్థ ధనంజయులు కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో మంగళవారం శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో అన్నదానం చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం టీటీడీ ఆలయ అధికారి సురేష్‌కుమార్ మాట్లాడుతూ దాతలు ప్రతి వారం ముందుకొచ్చి పేదలకు అన్నదానం చేయడం అభినందనీయమన్నారు.

ఘనంగా మాజీ ప్రధాని

రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు



వృద్ధులకు పళ్లు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ప్రజాశక్తి-కార్వేటినగరం: దివంగత నేత భారత దేశ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ రాష్ట్ర అధికారి ప్రతినిధి గోవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం వృద్ధాశ్రమంలో ఘనంగా చేపట్టారు. ఈ సందర్భంగా వృద్ధులకు అన్నదానంతో పాటు, స్వీట్లు, పళ్లు పంపిణీ చేశారు. అనంతరం రాష్ట్ర కాంగ్రెస్ అధికారి ప్రతినిధి మాట్లాడుతూ భారత ప్రధానిగా రాజీవ్‌గాంధీ చేసిన సేవలను కొనియాడారు. దేశ ప్రజల కోసం ప్రాణాలర్పించిన కుటుంబం ఇందిరాగాంధీ కుటుంబమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా వృద్ధులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దినకర్, మాజీ సేవాదళ్ అధ్యక్షుడు గౌతమ్, సీనియర్ నాయకులు ఉమాపతిరెడ్డి. తారాసింగ్, తోతు, షరీఫ్, రుద్ర, పురుషోత్తంరాజు, రాజేశ్వరమ్మ పలువురు పాల్గొన్నారు.



చిత్తూరుడెస్క్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ నగిరి కాంగ్రెస్ అభ్యర్థి రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో నగరి బస్టాండ్ వద్ద రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలతో కలిసి నివాళులర్పించారు. అనంతరం రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో నగరి కాంగ్రెస్ పార్టీ కార్యాల యం వద్ద నుంచి ర్యాలీగా బయలుదేరి శ్రీ పెరంబుదూర్ వెళ్లి రాజీవ్ గాంధీ సమాధికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాకేష్ రెడ్డి మాట్లాడుతూ భారత ప్రధానిగా ఈ దేశ భవిష్యత్తుకు ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చి నేడు ఐటీ రంగంలో భారతదేశం దూసుకుపోతూ ఉంది అంటే అది రాజీవ్ గాంధీ ఘనత అన్నారు. ముఖ్యంగా గ్రామ స్వరాజ్య పంచాయతీలకు జవహర్ రోజ్ గార్ నిధులను కేటాయించి పంచాయతీలకు గ్రామాల అభివృద్ధికి మూలస్తంభం స్వర్గీయ గౌరవనీయులు రాజీవ్ గాంధీ అని అన్నారు. కార్యక్రమంలో పిసిసి జనరల్ సెక్రెటరీ ఆర్.బాబు, పిసిసి సభ్యులు నటరాజ మొదలియార్, సుధాకర్ రాజు, డిసిసి వైస్ ప్రెసిడెంట్ ఢిల్లీ, డిసిసి జనరల్ సెక్రెటరీ దేశయ్య, చిరంజీవిరెడ్డి పలువురు పాల్గొన్నారు.

ఉద్యాన పంటల పెంపకానికి ఉపాధి తోడ్పాటు

❖ ఫారంపాండ్‌లతో రైతుకు లాభదాయకం
❖ ఉపాధిహామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి
❖ ఏపీవో దినకర్‌బాబు రైతులకు పిలుపు

ప్రజాశక్తి-సోమల: రైతులందరూ ఉపాధిహామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏపీవో దినకర్ బాబు కోరారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రైతు పంట పొలాల్లో పలు అభివృద్ధి పనులకు సంబంధించి ఉపాధి హామీ పథకం ద్వారా లబ్ధిచేకూరుస్తున్నట్లు తెలిపారు. ఫారం పాండ్‌ల నిర్మాణాలతో వ్యవసాయ భూములలో భూగర్భ జలాల అభివృద్ధి సారవంతమైన భూమి పశువులకు నీటి సౌకర్యం ఏర్పడుతుందని, అదేవిధంగా సరిహద్దు కందకాల ద్వారా నీటిని నిలువ చేయడం భూగర్భ జలాల పెంపు సారవంతమైన మట్టి కొట్టుకుపోకుండా నిలువరించవచ్చునని తెలిపారు. అదేవిధంగా ఉపాధి హామీలో హార్టికల్చర్ ద్వారా ఐదు ఎకరాల లోపు ఉన్న రైతులు మామిడి మొక్కలు మునగ మొక్కలు నాటుకోవచ్చునని మూడు సంవత్సరాల వరకు వాటి సంరక్షణ బాధ్యత ఉపాధి హామీ ద్వారా జరుగుతుందని దీనివల్ల రైతుకు చేయూత అందించడమే కాకుండా లాభదాయకంగా ఉంటుందని అయితే రైతులు మొక్కలను నర్సరీ నుండి తెచ్చుకొని ఉపాధి ద్వారా గుంతలు తవ్వి నాటుకుని అభివృద్ధి పథంలోకి రావాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.



ఫారంపాండ్ నిర్మాణాలను పరిశీలిస్తున్న ఏపీవో

పగలే వెన్నెలా..



ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: మండలంలోని దాసర్లపల్లిలో పగలంతా విద్యుత్ దీపాలు వెలుగుతూనే ఉన్నాయి. అధికారులకు అనేక సార్లు తెలిపినా పట్టించుకోలేదని స్థానికులు చెబుతున్నారు. పగలంతా వృథాగా విద్యుత్ దీపాలు వెలుగుతున్నాయని తెలిపారు. స్విట్చ్ బోర్డులు ఏర్పాటు చేసి విద్యుత్ ఆదా చేయాలని పలువురు కోరుతున్నారు.

మేడపై నుంచి పడి బాలికకు గాయాలు

ప్రజాశక్తి-సోమల: మండల కేంద్రమైన సోమల పంచాయతీ ముంద్రివారిపల్లి గ్రామానికి చెందిన జస్వికి(4) అనే బాలిక మిద్దిపై ఆడుకుంటూ ప్రమాదవశాత్తు పై నుంచి కిందకు పడడంతో తలకు తీవ్ర గాయమైన సంఘటన సోమవారం సాయంత్రం చోటుచేసుకుంది. కలికిరి మండలం గుండ్ల బురుజు గ్రామానికి చెందిన హరి భవిత దంపతుల కుమార్తె జస్వికి ముంద్రివారిపల్లె గ్రామంలోని తన అమ్మమ్మ ఇంటికి వేసవి సెలవులకు వచ్చింది. సోమవారం సాయంత్రం సుమారు 8గంటల ప్రాంతంలో మిద్దెపై ఆడుకుంటూ ప్రమాదవశాత్తు కింద పడటంతో తలకు తీవ్ర గాయం అయింది వెంటనే సోమల లోని ప్రైవేటు వైద్యశాలకు తీసుకువచ్చి అటు పిమ్మట మదనపల్లికి మెరుగైన వైద్యం కోసం తీసుకెళ్లినట్టు సమాచారం.

మండల అభివృద్ధికి సహకరించండి: ఎంపీపీ



బంగారుపాళ్యం: సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ అమరావతి



బంగారుపాళ్యం: సమావేశానికి హాజరైన సభ్యులు

ప్రజాశక్తి-చిత్తూరుడెస్క్: మండల అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఎంపిపి అమరావతి కోరారు. మంగళవారం బంగారుపాళ్యం మండల అభివృద్ధి కార్యాలయం సమావేశం మందిరంలో మండల సర్వసభ్య సమావేశం జరిగింది. సమావేశంలో ఎంపీడీవో శివశంకర్ మాట్లాడుతూ ఎన్నికల నియమావళికి లోబడి సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మండలంలో నీటి సమస్య ప్రతి ఒక్కరికి వైద్యం వ్యవసాయానికి తగిన విత్తనాల పంపిణీ విద్యా సంవత్సరం ప్రారంభంలో విద్యార్థులకు పంపిణీ చేసే విద్యా సామాగ్రి పంపిణీలు జరుగుతున్నాయన్నారు. వాటిని ప్రభుత్వం కొనసాగింపు చెర్రీగా వివిధ దశల్లో చేపడుతుందన్నారు. అనంతరం సమావేశం అజెండా పూర్తి అయినది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పి.రామచంద్రారెడ్డి, వైస్ ఎంపీపీలు శిరీష్ రెడ్డి, జయకుమార్, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ అమర్నాథ్, మండల కో-ఆప్షన్ నెంబర్ ఫిరోజ్ అహ్మద్, తహశీల్దార్ సుభద్రమ్మ, ఎంఈవో నాగేశ్వరరావు, ఏవో చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

తవణంపల్లి: మండల సర్వసభ్య సమావేశం మండల పరిషత్ అధ్యక్షులు పట్నం ప్రతాపరెడ్డి అధ్యక్షతన మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. సమావేశంలో వ్యవసాయం, విద్య, వైద్యం గ్రామీణ నీటి సరఫరా, విద్యుత్ లాంటి పలు అంశాలపై చర్చించారు. గ్రామాలలో నాయకులు ప్రజలు ఎదుర్కొంటున్న పలు అంశాలను అధికారులు దృష్టికి తీసుకువచ్చారు. ఎంపీపీ ప్రతాపరెడ్డి పరిష్కారం దిశగా చర్యలు చేపడుతున్నట్లు నాయకులకు వివరించారు. ఎన్నికల కోడ్ ఉన్న నేపథ్యంలో ప్రధానమైన తాగునీరు, వ్యవసాయం పైన ప్రధాన దృష్టి సారించారు. వేరుశనగ విత్తనాల పంపిణీపై వ్యవసాయ అధికారి నాయకులకు వివరించారు. రైతులు ఎవరు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎంపీపీ, సూచించారు. జెడ్పిటిసి భారతి మధుకుమార్ మాట్లాడుతూ గ్రామాలలో నెలకొన్న ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు మండలంలోని ఎంపీటీసీలు సర్పంచులు అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

మంచి మనిషి 'శాంతారాం'కు ఘన నివాళి



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: పట్టణంలోని ది స్కూల్ ఆవరణలో మునిసిపల్, దేవస్థానం మాజీ చైర్మన్ శాంతారాం రావు జె.పవార్ 5వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళలర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన కుమార్తె డాక్టర్ అర్చన జె.పవార్ మాట్లాడుతూ మంచి మనిషి అయిన మా తండ్రికి మరణం ఉండదన్నారు. ఆయన ఎప్పటికీ మర్చిపోలేని ప్రజల మనిషి అని, మా మధ్యనే వున్నాడని అన్నారు. కరస్పాండెంట్ జనార్ధ రావు జె.పవార్ మాట్లాడుతూ రాజకీయాల్లో అజాత శత్రువుగా, అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొందారని కొనియాడారు. కార్యక్రమంలో పివిఆర్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రతాప్ రావు వి పవార్, జనార్ధ రావు జె.పవార్, డాక్టర్ ఆర్చన జె.పవార్, మహేశ్వర్ రావు పడూల్కర్, హెచ్.బాబు, ది స్కూల్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.